రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 237 మంగళవారం 08-09-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## బ్రిక్స్ వేదికగా జైశంకర్ కీలక వ్యాఖ్యలు.. వాణిజ్య లోటుపై అసంతృప్తి!



2లో

- బ్రిక్స్ వర్చువల్ సదస్సులో విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రసంగం
- వాణిజ్యంలో పారదర్శకత, న్యాయమైన విధానాలు అవసరమని ఉద్ఘాటన

## హైదరాబాద్‌లో భారీగా... రద్దయిన రూ.500, రూ. 1000 నోట్ల పట్టివేత



2లో

- నారాయణగూడలో పట్టుకున్న ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు
- కెనరా బ్యాంకు వద్ద ఇద్దరు, వాటర్ వర్క్స్ కార్యాలయం వద్ద ఇద్దరి అరెస్టు
- మూడు బ్యాగుల్లో రూ. 2 కోట్ల విలువ చేసే రద్దయిన నోట్లు

## 70కి పైగా బీసీ కుల సంఘాల నేతలతో కవిత భేటీ



2లో


# నేపాల్ రక్తసిక్తం

- నేపాల్‌లో రణరంగం.. సోషల్ మీడియాపై నిషేధంతో హింస, 9 మంది మృతి
- సోషల్ మీడియాపై నిషేధానికి వ్యతిరేకంగా నేపాల్‌లో తీవ్ర నిరసనలు
- ఖాట్మండులో హింసాత్మకంగా మారిన యువత ఆందోళన
- పోలీసుల కాల్పులు.. 9 మంది నిరసనకారుల మృతి, 42 మందికి గాయాలు
- నిషేధంతో పాటు ప్రభుత్వ అవినీతిపై కూడా యువత ఆగ్రహం
- పార్లమెంట్ ముట్టడికి యత్నం.. ఖాట్మండులో కర్ఫ్యూ విధింపు



ఖాట్మండూ : నేపాల్‌లో సోషల్ మీడియాపై ఇటీవల అక్కడి ప్రభుత్వం విధించిన నిషేధం హింసకు దారి తీసింది. సోమవారం కేపీ శర్మ ఓలీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత చేపట్టిన ఆందోళన హింసాత్మకమైంది. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 20మంది ప్రాణాలు కోల్పోగా, 200 మందికిపైగా గాయపడ్డారు. నైతిక బాధ్యత వహిస్తూ హోంమంత్రి లేఖక్ రాజీనామా చేశారు. ఆస్పత్రుల నుంచి అందిన సమాచారం ప్రకారం ట్రామా సెంటర్‌లో ఆరుగురు, సివిల్ ఆస్పత్రిలో ముగ్గురు, ఎవరెస్ట్ ఆస్పత్రిలో ముగ్గురు, ఖాట్మండూ మెడికల్ కాలేజీలో ఒకరు, త్రిభువన్ యూనివర్శిటీలో ఒకరు ప్రాణాలు కోల్పోయారని హిమాలయన్ టైమ్స్ వార్తాపత్రిక కథనం వెల్లడించింది.

రాజధాని ఖాట్మండూలో 'జెడ్ జనరేషన్' యువత భారీ ఎత్తున నిరసనకు దిగింది. పార్లమెంట్ వద్ద బారికేడ్లు తోసుకుని లోపలికి చొచ్చుకుపోయే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఆందోళన కారులకు, భద్రతా దళాలతో ఘర్షణ జరిగింది. దీంతో కాల్పులు జరిపి ఆందోళనకారులను అదుపు చేయాల్సి వచ్చింది. వేల మంది యువతతో ఖాట్మండూ జనసముద్రంగా మారిపోయింది. పోలీసులు ప్రకటించిన నిషేధిత జోన్లను కూడా వారు లెక్క చేయలేదు. తన స్నేహితుడి తలలోంచి బుల్లెట్ దూసుకెళ్లడం, అతడు కుప్పకూలడం కళ్లారా చూశానని ఓ యువకుడు రోదిస్తూ వివరించాడు. ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయమే దీనికి కారణమని అతడు మండిపడ్డాడు. %హింసాత్మక సంఘటనల కారణంగా రాజధాని నగరంలో అనేక చోట్ల కర్ఫ్యూ విధించారు. పార్లమెంట్ భవనం పరిసరాల్లో మధ్యాహ్నం 12.30 నుంచి రాత్రి 10 గంటల వరకు నిషేధాజ్ఞలు విధించారు. జనసంచారం పనికి రాదని, నిరసన ప్రదర్శనలు, సమావేశాలు , గుమికూడడాలు నిషేధమని చీఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ చాబిలాల్ రిజాల్ హెచ్చరించారు. రాష్ట్రపతి భవన్, వైస్ ప్రెసిడెంట్ నివాసం, ప్రధాని కార్యాలయం వద్ద కూడా నిషేధాజ్ఞలు విధించారు. గడువు లోపల కమ్యూనికేషన్లు, సమాచార సాంకేతిక శాఖ వద్ద రిజిస్టర్ కానందుకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, యూట్యూబ్ , ఎక్స్, రెడిట్, లింకిన్ వంటి 26 సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం గత గురువారం నిషేధం విధించింది. ఈ గడువు బుధవారం రాత్రి తీరిపోయినా



## నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

న్యూఢిల్లీ : భారత ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక నే డు (మంగళవారం) జరుగుతుంది. ఇందుకు అ న్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈసారి పోటీ తీవ్రస్థాయి ముఖాముఖీగా ఉంది. అధికార బిజెపి సా రథ్యపు ఎన్‌డిఏ అభ్యర్థి సిపి రాధాకృష్ణన్, ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా బి సుదర్శన్ రెడ్డి రంగంలో ఉన్నారు. జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఎన్నిక అనివార్యం అయింది. అధికార ఎన్‌డిఎకు గెలిచేందుకు అవసరం అయిన మెజార్టీ ఉంది. అ యినప్పటికీ ఎటువంటి అవాంఛనీయ పరిస్థితి త లెత్తకుండా చూసుకుంటూ బిజెపి అగ్రనేతలు జా గ్రత్తలు వహించారు. పార్లమెంట్ ఉభయసభల స భ్యులు ఎంపిలతో కూడిన ఎలక్టోరల్ కాలేజ్ ద్వా రా ఈ ఎన్నిక జరుగుతుంది. ఎంపిలు తమ ఓట్ల ను పార్లమెంట్ హౌస్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల మధ్య వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ ఆ రుగంటలకు ఆరంభమవుతుంది. ఫలితం సాయం త్రం దాటిన తరువాత ఎప్పుడైనా ప్రకటిస్తారు. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక ఎంపీల ఆత్మ ప్రభోధానుసారం జరుగుతుంది. పార్టీల వారిగా తమ ఎంపిలకు విప్‌లు జారీ చేసే అవకాశం ఉండదు. ఎన్నిక కేవలం సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలోనే జరుగుతుంది. ఈ ఎన్నిక ప్రక్రియకు రాజ్యసభ సెక్రెటరీ జనరల్ పిసి మోడీ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. ఆయనకు ఇద్దరు సీనియర్ అధికారులు సహాయకులుగా నియమితులు అయ్యారు. ఎన్‌డిఏ అభ్యర్థిగా ఉన్న సిపి రాధాకృష్ణన్ ఇప్పుడు మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. బిజెపికి, సంఘ్ పరివార్‌కు అత్యంత విధేయుడు. ప్రతిపక్షాలు ఈ సారి తమ వైపు నుంచి అన్ని పార్టీల మద్దతు కూడగట్టుకుని జస్టిస్ బి సుదర్శన్ రెడ్డిని నిలిపాయి. దీనితో ఈ సారి ఎన్నికకు

మిగతా 2లో

## బిజెపి ఉపాధ్యక్షులుగా 8మందికి ఛాన్స్

హైదరాబాద్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సోమవారం రాష్ట్ర కమిటీని ప్రకటించారు. అందరి ఊహలను పటాపంచలు చేస్తూ రాష్ట్ర కమిటీలో తనదైన ముద్ర వేసుకున్నారు. కొత్త కమిటీలో ఉపాధ్యక్షులుగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు యాదవ్, బండారి శాంతి కుమార్, ఎం. జయశ్రీ, కొల్లి మాధవి, డాక్టర్ జె. గోపి (కళ్యాణ్ నాయక్), రఘునాథ్ రావు, బండ కార్తిక రెడ్డిలకు చోటు ద క్కింది. ప్రధాన కార్యదర్శులుగా డాక్టర్ ఎన్. గౌతం రావు, టి. వీరేందర్ గౌడ్, వేముల అశోక్‌లను నియమించారు. కార్యదర్శులుగా డా. ఒ. శ్రీనివాస్ రెడ్డి, కొప్పు భాష, భరత్ పర్షాద్, బండారు విజయలక్ష్మి, స్రవంతిరెడ్డి, కరణం పరిణిత, బద్దం మహిపాల్ రెడ్డి, డాక్టర్ తూటుపల్లి రవి కుమార్, కోశాధికారిగా దేవికి వాసుదేవ్, సంయుక్త కోశాధికారిగా విజయ్ సురాన జైన్, ముఖ్య అధికార

మిగతా 2లో

## తలసరి ఆదాయంలో మనమే నెంబర్.1




హైదరాబాద్ : దేశంలో తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రతి వ్యక్తి ఆదాయంలో రూ. 3.87 లక్షలతో ఈ ఘనత సాధించినట్లు చెప్పారు. సోమవారం ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. కర్ణాటక, హర్యానాలను అధిగమించి ఐదు సంవత్సరాల తర్వాత తొలిసారి ఈ అగ్రస్థానాన్ని సాధించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా భావిస్తుందని చెప్పారు. ఆస్తుల తాకట్టు పెట్టాలని, ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయాలని రైతులను ఒత్తిడి చేయవద్దని, బ్యాంకర్లు మానవీయ కోణంలో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. మొదటి క్వార్టర్‌లోనే 33.64 శాతం2025 -26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో బ్యాంకులు ప్రాధాన్య రంగ రుణాల విభాగంలో మంచి ఫలితాలు సాధించటం పట్ల సంతోషంగా ఉందని చెప్పారు. ప్రాధాన్య రంగంలో వార్షిక రుణ ప్రణాళిక రుణ లక్ష్యాల్లో మొదటి త్రైమాసికంలోనే 33.64శాతం సాధించడం అభినందనీయమన్నారు. రాష్ట్రం నిరంతరం అధిక

మిగతా 2లో

## తలలేని శంకుస్థాపన




2

- గోదావరి డ్రింకింగ్ స్కీమ్‌కు మల్లన్న సాగర్‌ను వదిలి దాని తోక గండిపేట దగ్గర శ్రీకారం చుడతారా?

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి: బిజెపి చీఫ్



2

దిన పత్రిక
తొలి సమయం
మంగళవారం 09 సెప్టెంబర్ 2025

# నేపాల్ రక్తసిక్తం

అవి రిజిస్టర్ కాలేదు. టిక్‌టాక్, వైబర్, విట్క్, నింబజ్, పోపో లైవ్ మాత్రం రిజిస్టర్ అయ్యాయి. టెలిగ్రామ్, గ్లోబల్ డైరీలు రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేశాయి. వాటికి ఆమోదం తెలిపే ప్రక్రియ నడుస్తోంది. క్రమబద్ధీకరణ కోసం వీటిని నిషేధించడమైందని ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టం చేసినా , ప్రజలు మాత్రం ఇది భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడిగా చివరకు సెన్సార్‌కు దారి తీసిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని కెపి శర్మ ఒలి ఆదివారం ఒక ప్రకటనలో దేశాన్ని అణగదొక్కే క్రమశిక్షణ రాహిత్యాన్ని,నిర్లక్ష్యాన్ని తమ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని హెచ్చరించారు. తమ పార్టీ సామాజిక మాధ్యమాలకు వ్యతిరేకం కాదని, అయితే ఈ మాధ్యమాలను అడ్డంపెట్టుకుని వ్యాపారాలు చేయడాన్ని తాము అంగీకరించేది లేదని పేర్కొన్నారు. చట్టానికి వ్యతిరేకంగా ధన సంపాదన చేస్తున్నారని ఆరోపించారు. ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం నిషేధం వల్ల చదువు కోసమో, సంపాదన కోసమో, విదేశాల్లో ఉంటున్న 70 లక్షల మంది నేపాలీ యువత స్వదేశంలో కుటుంబ సభ్యులతో బంధు మిత్రులతో సంభాషించే అవకాశం కోల్పోతారు. మరోవైపు ప్రధాని కెపి శర్మ ఓలీ తాజా హింస నేపథ్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. పరిస్థితిని అధికారులతో సమీక్షించారు. ఇక విపక్షం మాత్రం 20 మంది మరణానికి కారణమైన ఓలీ పదవి నుంచి వైదొలగాలని డిమాండ్ చేశారు.పాత్రికేయుల సమాఖ్య నిరసనప్రభుత్వ నిషేధం భావ ప్రకటన, పత్రికా స్వేచ్ఛకు భంగకరమని, రాజ్యాంగం భరోసా ఇచ్చిన సమాచార హక్కునూ కాలరాస్తోందని నేపాల్ పాత్రికేయుల సమాఖ్య విమర్శించింది. ఖాట్మండూలోని నడిబొడ్డున మైతీఘర్ మండల పాత్రికేయులు నిరసన పాటించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య డిజిటల్ నేపాల్ పతనాన్ని సూచిస్తుందని కంప్యూటర్ అసోసియేషన్ ఆఫ్ నేపాల్ (సిఏఎన్) సునైనా ఘిమిరే విమర్శించారు. సమస్య పరిష్కారానికి భాగస్వాములతో చర్చలు అవసరమని సూచించారు. రాజకీయ నాయకులు, ప్రముఖుల పిల్లలు అవినీతితో సంపాదించిన ధనంతో అన్ని సౌకర్యాలు పొందుతున్నారని ఆరోపిస్తూ యువతో ఒక వర్గం నెపో కిడ్ అనే ఆందోళన చేపట్టింది. వారు కూడా ఈ ఆందోళనల్లో పాలుపంచుకుంటున్నారు.సోషల్ మీడియా వేదికలపై ప్రభుత్వం విధించిన నిషేధం నేపాల్‌ను రణరంగంగా మార్చింది. ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ యువత చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. రాజధాని ఖాట్మండులో సోమవారం జరిగిన నిరసనల సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో 42 మందికి పైగా గాయపడటంతో దేశవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ సహా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను నిషేధిస్తున్నట్లు నేపాల్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా 'హమి నేపాల్' అనే సంస్థ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు సోమవారం ఉదయం ఖాట్మండులోని మైతిఘర్ వద్ద సమావేశమయ్యారు. "సోషల్ మీడియాను కాదు, అవినీతిని మూసేయండి," "మా భావప్రకటనా స్వేచ్ఛను హరించవద్దు" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జాతీయ జెండాలు చేతబూని, జాతీయ గీతం ఆలపిస్తూ పార్లమెంట్ భవనం వైపు భారీ ర్యాలీగా కదిలారు.ఆందోళనకారులు పార్లమెంట్ భవనాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బారికేడ్లను దాటుకుని లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించిన నిరసనకారులను అదుపు చేసేందుకు పోలీసులు మొదట టియర్ గ్యాస్, వాటర్ కానన్లను ప్రయోగించారు. అయినప్పటికీ ఆందోళనకారులు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనతో న్యూ బానేశ్వర్ ప్రాంతం దద్దరిల్లింది. కాల్పుల్లో గాయపడిన వారిని సమీపంలోని సివిల్, ఎవరెస్ట్ ఆసుపత్రులకు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 9 మంది మరణించినట్లు సివిల్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మోహన్ చంద్ర రేగ్మి ధ్రువీకరించారు.సోషల్ మీడియా నిషేధం తమ ఆగ్రహానికి తక్షణ కారణమే అయినప్పటికీ, దేశంలో ఏళ్లుగా పేరుకుపోయిన వ్యవస్థాగత అవినీతే తమ ప్రధాన ఆందోళనకు కారణమని నిరసనకారులు స్పష్టం చేశారు. "ఈ నిషేధం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం. గత తరాలు అన్నీ సహించాయి, కానీ మా తరంతో ఇది ఆగాలి" అని ఇక్షమా తుమ్రోక్ అనే విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేశారు.అల్లర్ల నేపథ్యంలో ఖాట్మండు జిల్లా యంత్రాంగం నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించింది. రాష్ట్రపతి, ప్రధాని నివాసాలు, సింఘ దర్బార్ పరిసరాల్లో మధ్యాహ్నం 12:30 నుంచి రాత్రి 10 గంటల వరకు కర్ఫ్యూ అమలులో ఉంటుందని అధికారులు ప్రకటించారు

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

ప్రాధాన్యత పెరిగింది. ఎన్‌డిఎ, కాంగ్రెస్ సారథ్యంలోని ప్రతిపక్షాల ఎంపిలు బృందాల వారిగా సోమవారం వేర్వేరుగా సమావేశాలు నిర్వహించాయి. ఓటు వేసే విధానం గురించి వారికి తెలియచేయడం జరిగింది. ఈ క్రమంలో మాక్‌పోల్ నిర్వహించారు. ఉప రాష్ట్రపతి పదవికి పోటీదార్లు ఇద్దరూ దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వారు కావడంతో ఇది మరో ప్రత్యేకతకు దారితీసింది. ఎన్నిక ఓటు విధానం గురించి బిజెపి ఆదివారం ప్రత్యేకంగా వర్క్‌షాప్ నిర్వహించింది. దీనికి దాదాపుగా అందరు ఎన్‌డిఎ ఎంపీలు హాజరయ్యారని వెల్లడైంది. ఇక గత రెండురోజులుగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వం పట్ల ఇంతకు ముందటి వరకూ తటస్థంగా లేదా ఎన్‌డిఎ వైపు మొగ్గు చూపిన ఒకటి రెండు పార్టీలు కూడా మద్దతు వ్యక్తం చేశాయి. ఓటు దశలో అంతరాత్మ ప్రబోధ వైఖరి ఏ పక్షానికి అయినా ఇబ్బందికర పరిణామం తీసుకువస్తుంది. క్రాస్ ఓటింగ్ జరుగకుండా చేసుకునేందుకు ఇరుపక్షాలు యత్నిస్తున్నాయి. ఈ విషయంలో ఎక్కువగా శ్రద్ధ వహించాల్సిన బాధ్యత ఇప్పుడు ఎన్‌డిఎపైనే ఉంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల దశలో ఘనమైన విజయం ద్వారా మరింత స్ఫూర్తితో వెళ్లాలని బిజెపి భావిస్తోంది.ఇప్పుడు మొత్తం ఓట్లు 781 లోక్‌సభ,రాజ్యసభలలో ఖాళీలను మినహాయిస్తే ఇప్పుడు మొత్తం ఎంపిలు 781 మంది. ఇందులో 543 మంది లోక్‌సభ ఎంపిలు, రాజ్యసభ ఎంపిలు 245 . 392 ఓట్లు వచ్చిన వారిని విజేతగా ప్రకటిస్తారు. లేదా చెల్లుబాటు అయిన ఓట్లలో సగానికి ఎక్కువగా సాధించిన వ్యక్తిని కూడా గెలిచినట్లుగా ప్రకటించవచ్చు. ఓటర్లు అయిన ఎంపిలకు పోటీ చేసే అభ్యర్థుల పేర్లతో కూడిన బ్యాలెట్ పేపర్లను అందిస్తారు. ఇక ఎంపి తమ ప్రాధాన్యతను తాము ఓటేసే అభ్యర్థి సంబంధిత పేరు ఉన్న కాలమ్ ఎదురుగా నెంబరు 1 అంకె రాసి ఓటేయాల్సి ఉంటుంది. పదాలు ద్వారా తెలిపితే ఓటు చెల్లకుండా పోతుంది. ఉభయసభల బలాబలాల అధికారిక రికార్డుల ప్రకారం చూస్తే మొత్తం 788 సభ్యులతో ఉంది.అయితే ఈ మధ్యకాలంలో ఏర్పడ్డ ఖాళీల క్రమంలో అసలు ఓట్లు 781. రాజ్యసభకు చెందిన 12 మంది నామినెటెడ్ సభ్యులకు కూడా ఓటు హక్కు ఉంది. విజేతగా ప్రకటించేందుకు 391 మెజార్టీ సంఖ్యాబలంగా ఉంటుంది. ఎన్‌డిఎ మొత్తం బలం 425 మంది ఎంపిలు. ప్రతిపక్షానికి ఉన్న బలం 324. కాగా ఎన్‌డిఎలో కానీ , ప్రతిపక్ష కూటమిలో కానీ లేని పార్టీలు కూడా ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు ప్రకటించాయి. వైఎస్ జగన్ సారథ్యపు వైఎస్‌ఆర్‌సిపి ఈ కోవకు చెందినదే. ఈ పార్టీకి పార్లమెంట్‌లో 11 మంది ఎంపిల బలం ఉంది. ఈ పార్టీ ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. రెండు పార్టీల అభ్యర్థులకు తామూ సమాదూరం పాటిస్తున్నట్లు, కెసిఆర్ పార్టీ బిఆర్‌ఎస్, బిజెడిలు ఈసారి ఓటింగ్‌కు హాజరు కారాదని నిర్ణయించుకున్నాయి.

# తలలేని శంకుస్థాపన

హైదరాబాద్: కాళేశ్వరం నీళ్లు వాడుకుంటూ నే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తోందని బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై చిల్లర ప్రచారం చేస్తున్నందుకు సిఎం రేవంత్‌రెడ్డితో సహా కాంగ్రెస్ నేతలు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆధారపడి గోదావరి జలాల పథకానికి సిఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేస్తున్నారని చెప్పారు. శంకుస్థాపన చేయాల్సి వస్తే కొండపోచమ్మసాగర్ వద్ద చేయాలి.. లేదా మల్లన్నసాగర్ వద్ద చేయాలని%ొ% కానీ, గండిపేట వద్ద చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కూలేశ్వరం అయిందన్న వారే గోదావరి జలాలను అక్కడి నుంచి తరలిస్తున్నారని తెలిపారు. కాళేశ్వరం తెలంగాణకు కల్పతరువు అని తేలియిపోందని చెప్పారు. తెలంగాణ భవన్‌లో సోమవారం బిఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ..మల్లన్నసాగర్ దగ్గర శంకుస్థాపన చేస్తే ఇవి కాళేశ్వరం నీళ్ళే కదా అని రైతులు ఎక్కడ ప్రశ్నిస్తారో అని గండిపేట దగ్గర డ్రామా చేస్తున్నారని విమర్శించారు. జ్ఞానం ఉన్న వాళ్లు ఎవరైనా తల దగ్గర శంకుస్థాపన చేస్తారు.. తలా తోక తెలియని వాళ్లే తోక దగ్గర చేస్తారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గత వారమే కాళేశ్వరం కూలిపోయిందని అబద్ధాలు ఆడి, ఇప్పుడు అదే కాళేశ్వరంలో భాగమైన మల్లన్న సాగర్ నుండి మూసీకి నీళ్లు అనుసంధానం చేస్తున్నార ని విమర్శించారు. రాహుల్ విమర్శించే సిబిఐకి కేసు ఇవ్వడం.. కాళేశ్వరంపై రేవంత్‌రెడ్డికి ఉన్న కక్షకు నిదర్శనం అని వ్యాఖ్యానించారు. సిఎం, ప్రభుత్వ వైఖరి అందరికీ అర్థమవుతోందని చెప్పారు. గండిపేటకు తీసుకొస్తున్నది కాళేశ్వరం జలాలా.. కా దా..? అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెటక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచి మూసీకి గోదావరి జలాలను తీసుకువచ్చే పథకానికి శంఖుస్థాపన చేసిన సిఎం రేవంత్ రెడ్డికిమల్లన్నసాగర్‌కు గోదావరి నీళ్లు ఎక్కడి నుంచే వస్తాయో చెప్పే నీతి, నిజాయితీ,దమ్ము ఉన్నాయా..? అని ప్రశ్నించారు. ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని పేర్కొన్నారు. కాళేశ్వరంతో ఇప్పటిదాకా 240 టిఎంసిల నీటి వినియోగం జరిగిందని, 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందిందని అన్నారు. 12 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా మేడిగడ్డ బ్యారేజీ కొట్టుకపోలేదని.. కానీ, కాంగ్రెస్ కూలిపోయిందని అబద్దాలు చెపుతున్నారని అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఓవైసీ ఎత్తిచూపారని చెప్పారు. 20 నెలలుగా బ్యారేజీలు ఎందుకు రిపేరు చేయడం లేదని కూడా అక్బరుద్దీన్ ప్రశ్నించారని గుర్తు చేశారు. మొదటినుంచి లక్ష కోట్ల అవినీతి అని కాళేశ్వరంపై కాంగ్రెస్‌లోని ప్రతి ఒక్కరూ తప్పుడు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాళేశ్వరం మీద చెప్పిన అబద్దాలను కప్పి పుచ్చుకోవడానికి మల్లన్న సాగర్ దగ్గర కాకుండా గండిపేట దగ్గర ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్నాడని కెటిఆర్ విమర్శించారు. లక్షకోట్ల అవినీతి, కాళేశ్వరం కూలేశ్వరం అన్న ఆరోపణలు చేసిన రేవంత్, ముఖం చెల్లకనే ఇలా చేశారని విమర్శించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో ఎలాంటి స్టోరేజ్ కెపాసిటీలను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని, తాము మాత్రం కాళేశ్వరం ప్రాజెక్టులో 141 టిఎంసిల నిల్వ సామర్థ్యంతో 15 రిజర్వాయర్లను నిర్మించామని తెలిపారు. దీంతో సహజంగానే నిర్మాణ వ్యయం పెరిగిందన్నారు. 2006లో అంచనాలు రూపొందించిన ప్రాణహిత చేవెళ్లకు,2015లో అంచనాలు రూపొందించిన కాళేశ్వరానికి మధ్య తేడా ఉంటుందన్నారు. కొండపోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్‌కు గోదావరి జలాలను తీసుకొచ్చేందుకు తమ హయాంలో 1,100 కోట్లతో రూపొందించిన అంచనాలను 7,390 కోట్లకు అంటే ఏడు రెట్లు పెంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాధనాన్ని లూటీ చేస్తుందని ఆరోపించారు. అంతేకాదు 16 వేల కోట్లతో పూర్తయ్యే మూసి సుందరీకరణ ప్రాజెక్టును కూడా 1,50,000 కోట్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెంచితే హైదరాబాద్ ప్రజలతో కలిసి దాన్ని బిఆర్ఎస్ అడ్డుకుందన్నారు. దీంతో రూటు మార్చిన రేవంత్ రెడ్డి విడతల వారీగా జనాల సొమ్మును దోచుకునేందుకే ఈ పథకాలను మొదలుపెట్టారని విమర్శించారు.మేడిగడ్డ బరాజ్‌లోని మూడు పిల్లర్లను ఇప్పటివరకు ఎందుకు రిపేర్ చేయించడం లేదో కాంగ్రెస్ ప్రభుత్వం జవాబు చెప్పాలని కెటిఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.94 వేల కోట్లు ఖర్చు అయితే అందులో 4 వేల కోట్లతో నిర్మించిన మొత్తం మేడిగడ్డ బరాజ్‌లో కేవలం 250 కోట్లు మాత్రమే ఖర్చు అయ్యే 7వ బ్లాక్‌లోని మూడు పిల్లర్ల రిపేర్లు చేయవచ్చని చెప్పారు. దాన్ని తామే రిపేర్ చేస్తామని నిర్మాణ కంపెనీ ముందుకొచ్చినా ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. కంపెనీనే రిపేర్ చేస్తామంటే ప్రజాధనం వృథా అయ్యే ప్రశ్న ఎక్కడి నుంచి వచ్చిందో రేవంత్ చెప్పాలని డిమాండ్ చేశారు.బనకచర్ల కోసమే మేడిగడ్డను బొందపెట్టే కుట్రలకు రేవంత్ తెర తీశాడని ఆరోపించారు. సుంకిశాలలో బ్లాక్ లిస్టు చేయాల్సిన ఏజెన్సీకి మళ్లీ రూ.7,400 కోట్ల పనులు అప్పగించారని, ఎందుకు ఆ సంస్థపై అంత ప్రేమ..? అని ప్రశ్నించారు. చర్యలు తీసుకోవాల్సింది పోయి.. రివార్డు ఇస్తారా.. కేంద్ర ప్రభుత్వం బ్లాక్ చేస్తే మీకెందుకు మొహమాటం..? అని నిలదీశారు. రూ. వేల కోట్ల ముడుపులు ఢిల్లీకి పంపి సీటును కాపాడుకోవడం తప్ప ఇంకోటి లేదని ఆరోపించారు.హైదరాబాద్ నగరం మొత్తానికి 24 గంటలు తాగునీటిని అందించే బాధ్యత తమది అని కెటిఆర్ తెలిపారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ 50 కిలోమీటర్ల మేర రింగ్ మెయిన్ నిర్మాణం చేశామని పేర్కొన్నారు. రాబోయేది మన కెసిఆర్ ప్రభుత్వమే అని.. మిగతా రింగ్ మెయిన్ కూడా తామే పూర్తి చేస్తామని చెప్పారు. ఈ రింగ్ మెయిన్ ద్వారా గోదావరి, కృష్ణా నీళు తీసుకొచ్చి హైదరాబాద్ మొత్తానికి మరో 500 ఏళ్లయినా నీటి కొరత లేకుండా చేస్తామని స్పష్టం చేశారు.12 వేల కోట్ల డ్రగ్స్‌లో సిఎంకు ఏమైనా ముడుపులు ముట్టాయా..?

మహారాష్ట్ర పోలీసులు వచ్చి, ఇక్కడి కంపెనీలో కార్మికులుగా చేరి, నెలల తరబడి పనిచేసి అక్కడ డ్రగ్స్ తయారు చేస్తున్నారని నిర్ధారించారని కెటిఆర్ తెలిపారు. సిఎంకు, పోలీసులకు సమాచారం లేకుండా 12 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ పట్టుకున్నారని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా తెలంగాణ పోలీసులు, ఇంటెలిజెన్స్, ఈగిల్, హైడ్రాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. 21 నెలల నుంచి ఆ డ్రగ్స్ కంపెనీపై ఎటువంటి చర్యలు తీసుకోలేదంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమైనా ముడుపులు ముట్టాయా..? అని నిలదీశారు. రేవంత్ రెడ్డి హోంమంత్రి శాఖ, ఈగల్ టీం, హైడ్రా టీం ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు.

పార్టీలో చర్చించిన తర్వాతనే కవిత సస్పెన్షన్‌పై నిర్ణయం

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, తన సోదరి కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంపై కెటిఆర్ స్పందించారు. కవిత సస్పెన్షన్ గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. కవితపై తమ పార్టీ చర్చించి చర్యలు తీసుకుందని, చర్యలు తీసుకున్న తర్వాత ఇక తాను మాట్లాడటానికి ఏమీ లేదని తెలిపారు. కవితపై వేటు అనేది పార్టీ అంతర్గతంగా చర్చించి తీసుకున్న నిర్ణయం అని, ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత వ్యక్తిగతంగా తాను దీనిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయదలుచుకోలేదని తేల్చి చెప్పారు. పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకున్నాక, దాని గురించి మాట్లాడి, విషయాన్ని పొడిగించదలుచుకోలేదని అన్నారు.

ఫిరాయింపు ఎంఎల్ఎలపై స్పీకర్ వెంటనే వేటు నిర్ణయం తీసుకోవాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. పిపిసి అధ్యక్షుడు, ఎంఎల్ఎ కడియం శ్రీహరి అప్రూవర్‌లుగా మారి నేరాన్ని అంగీకరించారని, ఈ విషయంలో ఇంకా విచారణ అవసరం లేదని అన్నారు.

# 70కి పైగా బీసీ కుల సంఘాల నేతలతో కవిత భేటీ

బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని, ఇందుకోసం ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో 70కి పైగా బీసీ కుల సంఘాల నాయకులతో ఈరోజు ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, ఎన్నికల ముందు కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. బీసీల రిజర్వేషన్ల అంశాన్ని కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పటివరకు పార్లమెంటులో ఎందుకు ప్రస్తావించలేదో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఆమె దుయ్యబట్టారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలోగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా కల్పించాలని కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని బీసీ సంఘాలను కలుపుకొని, రిజర్వేషన్ల సాధన కోసం ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగుతామని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ల లక్ష్యం నెరవేరే వరకు తమ పోరాటం ఆగదని ఆమె తేల్చిచెప్పారు.

## తలసరి ఆదాయంలో మనమే నెంబర్.1

సిడి రేషియోను కొనసాగించడం గర్వకారణమని, ఈ త్రైమాసికంలో ఇది 126.50 శాతంగా ఉందని వివరించారు.బ్యాంకులు మరింత సహాయం అందించాలిఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలను సాధికారత కల్పించేందుకు, ఆదాయ సృష్టి చేసే కార్యకలాపాలకు బ్యాం కులు మరింత రుణ సహాయం అందించాలని కోరారు. హ్యామ్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రంలో 13,000 కిలోమీటర్ల అంతర్గత రహదారుల నిర్మాణానికి ఇది ప్రారంభం అన్నారు. ఇది రాష్ట్రానికి మరింత మౌలిక వసతులు అందించి కొత్త స్థాయికి తీసుకు వెళుతుందని, ఈ ప్రాజెక్టులో బ్యాంకులు చురుకు గా పాల్గొనాలని కోరారు. బ్యాంకులు మరింత దృష్టి పెట్టి, క్రెడిట్ గ్యారెంటీ ట్రస్ట్ ఫర్ మైక్రో స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ కవరేజ్, వర్కింగ్ క్యాపిటల్ రుణాలను పెంచాలన్నారు. ప్రభుత్వ ఆలోచనలను దృష్టిలో పెట్టుకుని రైతులకు సకాలంలో, పెద్ద ఎత్తున బ్యాంకర్లు రుణాలు ఇవ్వాలని డిప్యూటీ సీఎం కోరారు. రాష్ట్రంలో మొదటి సంవత్సరం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షలు ఖర్చు చేస్తుందన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు రుణాలు ఇవ్వాలని డిప్యూటీ సీఎం బ్యాంకర్లను కోరారు.

## బిజెపి ఉపాధ్యక్షులుగా 8మందికి ఛాన్స్

ప్రతినిధిగా ఎన్‌వి సుభాష్‌ను నియమించారు.మహిళా మోర్చా అధ్యక్షురాలిగా డాక్టర్ మేకల శిల్పారెడ్డిని నియమించారు. యువ మోర్చా అధ్యక్షునిగా గణేష్ కుండె, కిసాన్ మోర్చా అధ్యక్షునిగా బస్వాపురం లక్ష్మీనర్సయ్య, ఎస్‌సి మోర్చా అధ్యక్షునిగా క్రాంతి కిరణ్, ఎస్‌టి మోర్చా అధ్యక్షునిగా నేనావత్ రవి నాయక్, ఒబిసి మోర్చా అధ్యక్షునిగా గంధమల్ల ఆనంద్ గౌడ్, మైనారిటీ మోర్చా అధ్యక్షునిగా సర్దార్ జగ్‌మోహన్ సింగ్‌ను నియమించారు.

ఇదిలాఉండగా రాంచందర్ రావు తన కార్యవర్గంలో బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మికి కార్యదర్శిగా అవకాశం కల్పించారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సూచించిన బండ కార్తిక రెడ్డికి ఉపాధ్యక్షురాలిగా చోటు కల్పించారు. ఇంకా మరి కొందరికీ అవకాశం కల్పించినట్లు సమాచారం. మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన మేరకు టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ హోం మంత్రి టి. దేవేందర్ గౌడ్ తనయుడు టి. వీరేందర్ గౌడ్‌కు ప్రధాన కార్యదర్శిగా స్థానం కల్పించారు.

పార్టీ రాష్ట్ర కమిటీ కూర్పుకు రాంచందర్ రావుకు చాలా సమయం పట్టింది. పార్టీ కమిటీలో నూతన రక్తం తీసుకుని వచ్చేందుకు ఆయన శ్రమించారు. అదేవిధంగా విద్యావంతులకు, వెనుకబడిన వర్గాలకు పెద్ద పీట వేశారు. మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్, వీరేందర్ గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, బండరు విజయలక్ష్మి తదితరులకు కీలక పదవులు అప్పగించారు. కార్యవర్గం కూర్పులో అన్ని వర్గాలకూ ప్రాధాన్యం ఇచ్చారు. కేంద్ర మంత్రులు, పార్టీ సీనియర్లు సూచించిన వారికీ ఆయన పదవులు కట్టబెట్టారు. అయితే పాత కమిటీలో చాలా మందిని తొలగించడంతో కొంత మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. పాత కమిటీలో ప్రధాన కార్యదర్శులుగా ఉన్న బంగారు శృతి, జి. ప్రేమేందర్ రెడ్డికి కమిటీలో చోటు దక్కలేదు. కార్యదర్శిగా ఉన్న డాక్టర్ ప్రకాశ్ రెడ్డికి ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి దక్కుతుందన్న అందరి అంచనాలు తలకిందులయ్యాయి. అయితే వారి సేవలను మరో రూపంలో వినియోగించుకోవాలని రాంచందర్ రావు భావిస్తున్నారని పార్టీ నాయకులు అంటున్నారు. ఏదైనప్పటికీ తనదైన ముద్ర ఉండాలన్న భావనతో రాంచందర్ రావు సోమవారం రాష్ట్ర కమిటీని ప్రకటించినట్లు స్పష్టం అవుతున్నది. కమిటీ చాలా బాగుందని పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు, నిజామాబాద్ జిల్లా పార్టీ ఇన్‌ఛార్జి వెంకట రమణి తెలిపారు. చురుకైన వారికి, ముఖ్యంగా విద్యావంతులకు, బిసిలకు పెద్ద పీట వేశారని ఆయన అభినందించారు.

## బ్రిక్స్ వేదికగా జైశంకర్ కీలక వ్యాఖ్యలు..

## వాణిజ్య లోటుపై అసంతృప్తి!

ప్రస్తుతం ప్రపంచం అనేక సంక్షోభాలతో సతమతమవుతోందని, ఈ సవాళ్లను పరిష్కరించడంలో అంతర్జాతీయ వ్యవస్థలు విఫలమవుతున్నాయని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. బ్రిక్స్ దేశాల నాయకుల వర్చువల్ సదస్సులో ఆయన ప్రసంగిస్తూ, ప్రపంచ వాణిజ్యంలో న్యాయమైన, పారదర్శక విధానాలను అనుసరించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. అంతేకాకుండా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ) వంటి బహుళపాక్షిక వేదికల్లో సంస్కరణలు తక్షణావసరమని స్పష్టం చేశారు.

ప్రస్తుత ప్రపంచ వాణిజ్య సరళి, మార్కెట్ అవకాశాలు ప్రధాన సమస్యలుగా మారాయని జైశంకర్ అభిప్రాయపడ్డారు. వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి నిర్మాణాత్మక, సహకార వైఖరి అవసరమని, అనవసరమైన అడ్డంకులను సృష్టించడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని హితవు పలికారు. వాణిజ్యేతర అంశాలతో వాణిజ్యాన్ని ముడిపెట్టడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ సందర్భంగా, కొన్ని బ్రిక్స్ భాగస్వామ్య దేశాలతోనే భారత్‌కు అత్యధిక వాణిజ్య లోటు ఉందని, ఈ సమస్యకు సత్వర పరిష్కారాలు కనుగొనాలని తాము ఒత్తిడి చేస్తున్నామని ఆయన గుర్తుచేశారు.

కరోనా మహమ్మారి, ఉక్రెయిన్, పశ్చిమాసియాలో జరుగుతున్న ఘర్షణలు, వాతావరణ మార్పుల వంటివి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేశాయని జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులను తట్టుకోవాలంటే మరింత పటిష్ఠమైన, నమ్మకమైన సరఫరా గొలుసులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఉత్పత్తి, తయారీ రంగాలను కొన్ని దేశాలకే పరిమితం చేయకుండా, వివిధ భౌగోళిక ప్రాంతాల్లో వాటిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు.

ప్రస్తుతం కొనసాగుతున్న ఘర్షణల వల్ల 'గ్లోబల్ సౌత్' దేశాలు ఆహారం, ఇంధనం, ఎరువుల భద్రత విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని జైశంకర్ తెలిపారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ సంస్థల పనితీరులో అనేక లోపాలు బయటపడ్డాయని, అందుకే యూఎన్ఎస్‌సీలో సంస్కరణల కోసం భారత్ ఎప్పటినుంచో డిమాండ్ చేస్తోందని పునరుద్ఘాటించారు. ఈ సంస్కరణల ఆవశ్యకతపై బ్రిక్స్ దేశాలు సానుకూలంగా ఉన్నాయని, ప్రపంచం ఎదురుచూస్తున్న ఈ మార్పు కోసం అందరం కలిసి ఒక బలమైన గొంతుకగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

## హైదరాబాద్‌లో భారీగా... రద్దయిన

## రూ.500, రూ. 1000 నోట్ల పట్టివేత

హైదరాబాద్ నగరంలో భారీగా రద్దయిన పెద్ద నోట్లు పట్టుబడ్డాయి. తొమ్మిదేళ్ల క్రితం రద్దయిన రూ.500, రూ.1000 నోట్లను ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నారాయణగూడ శాంతి థియేటర్ ఎదురుగా ఉన్న కెనరా బ్యాంకు వద్ద ఇద్దరిని, వాటర్ వర్క్స్ కార్యాలయం వద్ద ఇద్దరిని ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

వారి వద్ద ఉన్న మూడు బ్యాగుల్లో తనిఖీలు చేయగా రూ.2 కోట్ల విలువ చేసే రద్దయిన నోట్లు కనిపించాయి. పోలీసులు వాటిని స్వాధీనం చేసుకుని, తదుపరి విచారణ నిమిత్తం నారాయణగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి: బిజెపి చీఫ్

## రాంచందర్ రావు

: పార్టీ కోసం కష్టపడి పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు వెళ్లి రాష్ట్ర అధ్యక్షుడిని ఆయన నివాసంలో కలిశారు.జిల్లాలో పార్టీ స్థితిగతులపై చర్చించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నిలబెట్టిన అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పని చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే జరుగుతుందని కేంద్రం ఇచ్చే నిధుల గురించి ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలన్నారు. త్వరలోనే జిల్లాలో పర్యటిస్తానని ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పార్టీ శ్రేణులకు తెలిపారు. పార్టీ నాయకులు నలగామ శ్రీనివాస్, గాడిపల్లి భాస్కర్, సింగం సత్తయ్య, బాసంగారి వెంకట్, నత్తి మల్లేష్, దేవులపల్లి మనోహర్, సురేష్, పంజా అశోక్, లక్ష్మణ్ గౌడ్, తిరుపతి రెడ్డి, పెంటయ్య, పోచయ్య, చిక్కుడు చంద్రం, నాయిని సందీప్, నరసింహులు, గుండ్ల జనార్ధన్, సంతోష్, సురేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## భారత్‌ను చూసి నేర్చుకోండి..

## మోదీ పాలసీపై ఇజ్రాయెల్ నిపుణుడి ప్రశంసలు

అంతర్జాతీయ సంబంధాల్లో 'దేశ గౌరవాన్ని' ఒక వ్యూహాత్మక ఆస్తిగా ఎలా కాపాడుకోవాలో భారత్ నుంచి ఇజ్రాయెల్ పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఆ దేశానికి చెందిన ప్రముఖ రక్షణ రంగ నిపుణుడు జకి షలోమ్ అభిప్రాయపడ్డారు. మిస్‌గవ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ సెక్యూరిటీలో సీనియర్ ఫెలోగా పనిచేస్తున్న ఆయన, 'జెరూసలెం పోస్ట్'కు రాసిన ఒక వ్యాసంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని కొనియాడారు.పాకిస్థాన్‌తో ఘర్షణలు, అమెరికా విధించిన టారిఫ్‌ల వంటి క్లిష్ట సమయాల్లో ప్రధాని మోదీ దృఢమైన వైఖరిని ప్రదర్శించారని షలోమ్ గుర్తుచేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌ను కూడా మాట్లాడేందుకు నిరాకరించడం ద్వారా, తన దేశ గౌరవానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారనే బలమైన సందేశాన్ని మోదీ పంపారని ఆయన వివరించారు.

తొలి సమయం దిన పత్రిక

మంగళవారం 09 సెప్టెంబర్ 2025

# చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ముట్టడి



తొలి సమయం మహభూబాబాద్ సెప్టెంబర్ 8: ఈరోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి %ఎన్రూా% ఆధ్వర్యంలో భారీగా జరిగింది, ఈ ముట్టడికి చేయూత పెన్షన్ దారులు భారీగా పాల్గొని కలెక్టర్ కార్యాలయం ముట్టడించారు,అనంతరం %ఎన్రూా% జిల్లా అధ్యక్షులు ఎండి పాషా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గత ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో ఫెన్షన్ లు పెంచుతామని చెప్పి ఫెన్షన్ దారుల ఓట్లు వేసుకుని ఇప్పుడు ఫెన్షన్ పెంచకుండా మోసం చేశారు,ఇప్పటికైనా ఫెన్షన్లు పెంచకపోతే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ఫెన్షన్ దారుల అందరు చిత్తు చిత్తుగా ఓటమి పాలు చేస్తామని హెచ్చరించారు,%జవీ% కుర్చీలో కూర్చునే హక్కు రేవంత్ రెడ్డి కి లేదని మండిపడ్డారు, ఫెన్షన్ లు పెంచుకుంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఈ ఉద్యమం ఉద్రుతం చేస్తామని డిమాండ్ చేశారు,

ఈ కార్యక్రమంలో %మీర్రా% జాతీయ నాయకులు మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ,%మీర్రా% జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ, %ఎన్రూా% రాష్ట్ర ఉపాధ్యక్షులు చలగోల వెంకన్న గౌడ్,పోలేపాక శంకర్, %ఎన్రూా% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి వినోద్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి భూక్యా వెంకన్న ప్రధాన కార్యదర్శి చెడుపాక లక్ష్మణ్,కోశాధికారి కొండా వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు బైగళ్ళ సహదేవ్, బుడిగే శ్రీరాములు జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి,జెర్రిపోతుల నారాయణ ,మండల అధ్యక్షులు జల్లే ఉపేందర్,బండారి సొరంగం,ధర్మ,గుర్రం ప్రభాకర్,%ఎన్రూా% మహిళా అధ్యక్షురాలు తంగళ్ళపల్లి మంజుల,జిల్లా ప్రధాన కార్యదర్శి కాలేరు జ్యోతి,ఉపాధ్యక్షురాలు ముసిపట్ల జ్యోతి పిడుగు హైమా,జిల్లా ప్రచార కార్యదర్శి మద్ది రాజు,జిల్లా నాయకురాలు అనసూయ, %వీ=రూా% జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్ మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ,మంద యాకమళ్ళు,కందిపాటి బిక్షపతి మాదిగ , రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య,సురుగు ఐలయ్య ,మరియు చేయూత పెన్షన్ దారులు పాల్గొన్నారు,

## తల్లోజుల ఆచారి సమక్షంలో బిజెపి పార్టీలోనికి చేరికలు





తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 9 శ్రీరంగపురం మండల అన్ని గ్రామాల నుండి బిజెపి పార్టీలోకి చేరిక కార్యక్రమానికి ముఖ్య అతిథు మాజీ జాతీయ ఓబీసీ కమిషన్ సభ్యుడు గౌరవనీయులు శ్రీ తల్లోజుల ఆచారి. గౌరవ అతిథులు వనపర్తి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు డి. నారాయణ. వనపర్తి జిల్లామాజీ జెడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి. అయ్యగారి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. సబి రెడ్డి వెంకట్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షుడు మెట్టుపల్లి పురుషోత్తం రెడ్డి. బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు మున్నూరు రవీందర్. రాష్ట్ర కన్వీనర్ సభ్యులు గౌని వేమారెడ్డి. శ్రీరంగాపూర్ మండల ఇంచార్జి రాఘవేంద్ర గౌడ్. వనపర్తి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్. ప్రధాన కార్యదర్శ పేదిరాజు. ప్రధాన కార్యదర్శి కల్పన. శ్రీరంగాపుర మండల అధ్యక్షుడు నలవోతు విష్ణు. సమావేశ ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండల యువ నాయకత్వాన్ని వే లుగులోకి తీసుకురావటానికి రంగాపూర్ గ్రామానికి చెందిన బొడ్రాయి వినోద్ వారి అనుచరులతో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. తల్లోజు ఆచారి గారు శాలువాతో పార్టీ కండువాతో బొడ్రాయి వినోద్ గారిని వారినిచర్లను ఆహ్వానించడం జరిగింది.

## పిఠాపురంలో ప్రతి సోమవారం (పాడా) కార్యక్రమం




కాకినాడ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9, (తొలి సమయం ) పిఠాపురం ఏరియా డవలప్మెంట్ అథారిటీ (పాడా) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాడా ఏపీడీ వసంత మాధవి గారు పాల్గొని, పిఠాపురం పరిసర ప్రాంతాల ప్రజలు నుంచి వివిధ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 21 అర్జీలు అందాయన్నారు. ఇందులో రెవెన్యూ -2, మునిసిపాలిటీ-5, పిఆర్ - 2, ఎలక్ట్రికల్-2 , ఇతరములు - 5 మరియు ఆఫ్లైన్ అప్లికేషన్స్-5 వచ్చాయని ఆమె తెలిపారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

అర్జీ దార్లు వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం మునిసిపల్ కమీషనర్ మరియు పిఠాపురం, కొత్తపల్లి తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం






తొలి సమయం,వనపర్తి, సెప్టెంబర్ 8 రాజపేట దగ్గర పోలీస్ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం ముఖ్య అతిథులుగాజిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సార్ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు సిఐ వనపర్తి కృష్ణ సార్ వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి వనపర్తి టౌన్ ఎస్ఐ హరి ప్రసాద్ సార్ ఆత్మకూరు సిఐ శివప్రసాద్ పెద్దమందడి ఎస్ఐ శివకుమార్ సార్ ఎస్సై జయన్న జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ ఎస్సైలు సీఐలు పోలీస్ డిపార్ట్మెంట్ సామాజిక కార్యకర్త గంధం నాగరాజు నూతన పెట్రోల్ బంకులో మొదటి కస్టమర్ గంధం నాగరాజు

# పెద్దమల్లాపురం కేంద్రంగా మండలం ఏర్పాటు చేయాలి.

## బిలిరంపచోడవరం ఐటీడీఏలో విలీనం చేయాలని ధర్నా



కాకినాడ, సెప్టెంబర్ 8 (తొలి సమయం) జిల్లాలోని శంఖవరం మండలంలో ఉన్న పెద్దమల్లాపురంను కేంద్రంగా మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ముందు జిల్లా పరిషత్ సెంటర్ నుండి గిరిజన సంస్కృతిక సంప్రదాయాలతో కలెక్టరేట్ వరకు ర్యాలీ అనంతరం ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోదొడ్డి సర్పంచ్ లోత రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలో భాగంగా కాకినాడ జిల్లాలో ఉన్న సబ్ ప్లాన్ గిరిజన గ్రామాలైన 59 గ్రామాలను కలుపుకొని పెదమల్లాపురం కేంద్రంగా గిరిజన మండలాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఏలేశ్వరంలో జరిగిన ఎన్నికల సభలో ఇప్పటి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బహిరంగంగా హామీ ఇచ్చారని ఆ హామీని అమలు చేసి ఆ ప్రాంత గిరిజనుల చిరకాల కోరిక నెరవేర్చలని డిమాండ్ చేశారు. గిరిజనలైనప్పటికి 5వ షెడ్యూల్డ్ లేకపోవడంతో గిరిజనులకు రక్షణగా ఉన్న 1/70 చట్టం, పిసా చట్టం, ఆదివాసీల రిజర్వేషన్ వర్తింప చేయకపోవడంతో భూమి మీద రక్షణ లేదని, గ్రామ సభలకు అధికారం లేదన్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశలు లేకపోగా ఐటీడీఏ ఫలాలు అందక ఇప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాదని ధ్వజమెత్తారు. పెద్ద మల్లాపురం మండల సాధన కమిటీ నాయకులు ముసలయ్య బాలరాజు, జర్త సరస్వతి, కించి అప్పలకొండ, గ్రామ సర్పంచ్లు గుండు చెంచుబాబు, గంగరాజులు మాట్లాడుతూ గత 40 ఏళ్లగా ఇదే డిమాండ్ కోసం ఉద్యమాలు చేస్తున్నామని 1999 అసెంబ్లీ ఎన్నికలలో బ్యాలెట్ బాక్స్లో ఓటుతో పాటు పెద్ద మల్లాపురం మండల కేంద్రం చెయ్యాలని స్లిప్లు వేయగా కౌంటింగ్ వాటిని లెక్క వేయగా 16వేలు వచ్చాయన్నారు. తాము సబ్-ప్లాన్ ఏరియాలో ఉండడం వల్ల క్యాస్ట్ సర్టిఫికెట్లు, ఉద్యోగ అవకాశాలు, వైద్యం పూర్తి స్థాయిలో అందడంలేదని అభివృధికి దూరమావుతున్నమని వాపోయారు.

ఈ కార్యక్రమంకు సిపిఎం జిల్లా నాయకులు ఎం రాజశేఖర్ గిరిజన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసి సంపూర్ణ మద్దతూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, నాగేశ్వరావు, దొంగబ్బాయి, చిన్నయ్య, సత్తిబాబు, చెల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలి


### ప్రభుత్వం లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలిగించే ప్రక్రియను చేపట్టాలి

### కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన ఆదివాసీలు



తొలి సమయం భద్రాద్రికొత్తగూడెం /కరకగూడెం సెప్టెంబర్9:లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలి అంటూ కరకగూడెం మండల కేంద్రలో ఆదివాసీలు ర్యాలీ తీశారు. ముందుగా మండల కేంద్రంలోని బట్టుపల్లి సెంటర్ వద్దకు చేరుకొని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు అర్పించారు. ఆదివాసి ప్రజాప్రతినిధులు మాజీ ఎంపీ సోయం బాబురావు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లని వెంకటరావు ల చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.. కరకగూడెం మండల ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తున్న కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు తదనంతరం అక్కడనుండి కరకగూడెం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహి ంచారు. ఆదివాసి జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ఆదివాసి సమాజ హక్కుల పరిరక్షణ కోసం ఇలాంటి వెనుకడుగు ఉండదని అన్నారు లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తప్పించే వరకు ఉద్యమం నిరవధికంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టులో నడుస్తున్న కేసు విషయంలో లంబాడి నాయకులు చేసుకున్న తప్పుడు ప్రచారాన్ని మండల జేఏసీ తీవ్రంగా ఖండిస్తోంది అన్నారు.. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే ప్రక్రియకు ప్రభుత్వ స్వీకారం చుట్టాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తావని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ నాయకులు ప్రజాప్రతినిధులు యువత ఆదివాసి సమాజం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పెబ్బేరు పట్టణ ఆవాజ్ నూతన కమిటీ అధ్యక్షులుగా ఎం డి బద్రుద్దీన్



తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 8 పెబ్బేరు మున్సిపల్ కేంద్రలోని ఆవాజ్ పట్టణ నూతన కమిటీని సోమవారం పెబ్బేరు ఈద్గా మైదానంలో నిర్వహించారు ముఖ్య అతిథిగా అవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి,జబ్బార్, వనపర్తి జిల్లా కార్యదర్శి , ఎండి. ఖాజా ఆధ్వర్యంలో ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెబ్బేరు టౌన్ అధ్యక్షునికిగా మొహమ్మద్. బద్రుద్దీన్,ఉపాధ్యక్షులుగా మొహమ్మద్. అఫ్జల్ మొహమ్మద్. సద్దాం,ప్రధాన కార్యదర్శిగా, మొహమ్మద్. అతిక్ పాషా సహాయ కార్యదర్శులుగా, మొహమ్మద్ సల్మాన్,మొహమ్మద్ నబి , కోశాధికారిగా,మొహమ్మద్ అలీమ్ప్రచారం కార్యదర్శి మొహమ్మద్.ముజాయుద్దీన్, లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జబ్బార్ మాట్లాడుతూ అవాజ్ నూతన కమిటీసభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం జనాబ్ సయ్యద్ జియావుద్దీన్ మృతి పట్ల ఆవాజ్ కమిటీ సంతాపం తెలియజేస్తూ మౌనం పాటించడం జరిగింది. నూతన ఎన్నుకున్న టౌన్ అధ్యక్షులు బద్రుద్దీన్ మాట్లాడుతూ ఆవాజ్ కమిటీ ఉన్న ప్రతి అంశాలు ప్రజలకు తెలియజేస్తూ వారికి మరి సమస్యలను పరిష్కరించే విధముగాఈ ఆవాజ్ కమిటీ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ వనపర్తి జిల్లా కార్యదర్శి , ఎండి ఖాజా,ఆవాజ్ మండల కమిటీ అధ్యక్షులు అబ్దుల్ హుస్సేన్ , నశిరుద్దీన్ మజీద్, నిజం, అర్బుబ్, మోహిన్, ముస్తాక్, బాషా,మొహమ్మద్,అసద్,నవాల్, అఫ్రోజ్, షకీల్, ఇక్బాల్,జకీర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల ప్రవాస్ యోజన లో బీజేపీ మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి



తొలి సమయం పెద్ద వంగర సెప్టెంబర్ 8పెద్ద వంగర మండల కేంద్రంలో పలు గ్రామాలలో చర్చనీ అంశాలుగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్, జిల్లా %ర్% మోర్చా నాయకులు దరావత్ శ్రీను నాయక్ ప్రవాసీ గా పాల్గొన్నారు ఉప్పరగూడెం శివాలయం,రామాయణం లో దేవాలయాలు సందర్శించడం జరిగింది.గ్రామస్తులతో రచ్చబండ కార్యక్రమం పెద్దవంగర మండల కేంద్రంలో ఛాయ్ పే ఛర్చా.జెడ్పీటీసీ, ఎంపీటీసీ ప్రభారీలతో సమావేశం. %శ్రీఎ% తండ ,చిట్యాల, కిస్టు తండా, బొమ్మకల్ గ్రామంలో పర్యవేషణ చేయడం జరిగింది

దీనిలో మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడి ముఖేష్, %దీజీవీ% మండల అధ్యక్షుడు మెరుగు సందీప్ కుమార్, మండల కార్యదర్శి సుధాకర్,శంకర్, కిరణ్,బాలు,దాసు, శ్రీకాంత్ ,సాయి,చరణ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు

తొలి సమయం
దిన పత్రిక
మంగళవారం 09 సెప్టెంబర్ 2025

## లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి ఆదివాసీ సంఘాలు

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ..



తొలి సమయం ఆదిలాబాద్ సెప్టెంబర్ 9: : తెలంగాణ రాష్ట్రంలోని లంబాడీ, బంజారా, సుగాలీ కులాలను షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) జాబితా నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ సంఘాలు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించాయి. ఈ సమస్యపై తక్షణమే ఒక నివేదికను సుప్రీంకోర్టుకు పంపించాలని వారు కలెక్టర్‌ను కోరారు.

తుడుందెబ్బ, ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు వెట్టి మనోజ్, సలాం వరుణ్, ఆత్రం గణపతి, వెడ్మ ముకుంద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల ఆదివాసీలకు చెందిన రిజర్వేషన్లు, ప్రభుత్వ పథకాలు, ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఈ అంశంపై నివేదిక సమర్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించినప్పటికీ, ఇప్పటివరకు పూర్తి సమాచారం ఇవ్వలేదని వారు తెలిపారు.

ఆదివాసీల ప్రధాన డిమాండ్లలో ఇలా ఉన్నాయిలంబాడీ, బంజారా, సుగాలీ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చిన విధానం, దాని చట్టబద్ధతపై ఒక నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించాలి. లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల మూల ఆదివాసీలకు కలిగిన నష్టాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలి. సుప్రీంకోర్టు తుది తీర్పు వచ్చేవరకు లంబాడీ, బంజారా, సుగాలీ కులాలకు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయకూడదు.ఈ సమస్యను అత్యంత సున్నితమైనదిగా పరిగణించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంఘాల నాయకులు కోరారు.ధన్యవాదాలుజిఇట్లు,వెట్టి మనోజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి(తుడుందెబ్బ)పేందుర్ సంతోష్ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సలాం వరుణ్ ఆదివాసీ విద్యార్థి సంఘంఆత్రం గణపతి డివిజన్ అధ్యక్షులువెడ్మ ముకుంద్ మండల అధ్యక్షులు సోయం లలితా బాయి మహిళా సంఘం డివిజన్ అధ్యక్షురాలు మరియు తదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి పన్నీటి అభిషేకం



తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 8భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా మధ్యతరగతి మరియు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకై జి ఎస్ టి ని పెద్ద మొత్తంలో తగ్గిస్తూ మన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ మరియు మన ప్రియతమ ప్రధాని దేశ అభివృద్ధిలో అలుపెరుగని యోధుడు ప్రపంచం మెచ్చిన ధీరుడు నరేంద్ర మోడీ గారి చిత్రపటాలకు నేడు పెబ్బేరు పట్టణ శాఖ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కావలి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పన్నీరుతో అభిషేకం చేయడం జరిగింది . దేశ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఎన్నో ఉన్నత నిర్ణయాలను తీసుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ తనపై ఒక్క ట్రంటూ ఒక్కటి కూడా మచ్చ లేకుండా పరిపాలన కొనసాగిస్తున్న ప్రధానమంత్రి కి అభినందనలు తెలియజేస్తూ తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం జరిగింది ఎట్టి కార్యక్రమంలో ముఖ్య ముఖ్య అతిథిగా రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు ప్రస్తుత భారతీయ జనతా పార్టీ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జ్ రాచాల పురుషోత్తమ రెడ్డి గారు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని హేమా రెడ్డి గారు, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజుగార్లు, ఒబిసి మోర్చా ఉపాధ్యక్షులు చింతల రామకృష్ణ గారు, జిల్లా విద్యాశాఖ కన్వీనర్ నరసింహనాయుడు గారు, పట్టణ ప్రధాన కార్యదర్శి మోతె రాఘవేంద్ర, అన్నే శ్రీకాంత్, రాకేష్ గౌడ్, గోనెలా అరవింద్, శ్రీకాంత్ చారి, రవితేజ, రాజేష్ తదితరులు పాల్గొనడం జరిగినది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మహిళా ఆర్చరీ ఛాంపియన్ చికిత తనిపర్తి..

### -కెనడాలో జరిగిన 2025 యూత్ వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరపున బంగారు పతకం గెలుచుకున్న తొలి మహిళగా రికార్డు సృష్టించిన చికిత.





తొలి సమయం డెస్క్ హైదరాబాద్ సెప్టెంబర్ 9:చైనాలోని షాంగైలో జరిగిన సీనియర్ వరల్డ్ కప్ జట్టు రజత పతకం సాధించిన చికితను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు ఒలంపిక్స్ లో పతకం సాధించేలా ప్రభుత్వం తరపున పూర్తి శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణారావు, శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, రాజేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు

# పెబ్బేరు మండలంలో పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే

తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 8వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు సోమవారం పెబ్బేరు మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభాలు నిర్వహించారు

మొదటిగా కంచిరావుపల్లి తండాలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారుతండాలోని ఆలయ నిర్మాణానికి ఆయన తన సొంత నిధులు రూ. 2లక్షలను విరాళంగా అందజేశారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తండాకు బీటి రోడ్డు నిర్మాణం గ్రామపంచాయతీ భవన నిర్మాణం ఆలయ నిర్మాణంతోపాటు ప్రభుత్వ పథకాల భాగంగా రేషన్ కార్డులు రేషన్ బియ్యం ఇందిరమ్మ ఇండ్ల లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టేమని ఎమ్మెల్యే పేర్కొన్నారు

అనంతరం పెబ్బేరు మండల కేంద్రంలోనీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రూ. 45 లక్షల ఖర్చుతో తరగతి గదుల బలోపేతంతో పాటు డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టేందుకు శంకుస్థాపన చేశారు

అనంతరం పెబ్బేరు మండల పరిషత్ ఆవరణలో ప్లాస్టిక్ వేస్టేజ్ వేరియేషన్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారుఅనంతరం ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించారునియోజకవర్గంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ లను నిర్మించిన 5మంది భవన నిర్మాణ కార్మికుల దంపతులకు శాలువాలతో సన్మాని నూతన వస్త్రాలను అందజేసి సత్కరించారు

అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులను సన్మానించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం రేవంత్ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు

వనపర్తి నియోజకవర్గం లో విద్యాభివృద్ధి కోసం 650 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారుపాత సుగూరు గ్రామంలో హైమాస్ట్ లైట్లు ప్రారంభించి ఉన్నత పాఠశాలను సందర్శించారు

పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారుకొత్త సూగూరు గ్రామంలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించికాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించారుఅనంతరం పెంచికలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే గారు ప్రారంభించారుగ్రామంలో నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించారుఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వనపర్తి నియోజకవర్గంలో నేటికీ 1759 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు

విద్య వైద్యంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రేషన్ బియ్యం లాంటి పథకాలు రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి అందుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారురానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని అభివృద్ధిని





ఇంతకింత పెరిగేలా చేసుకోవాలని ఆయన నాయకులకు కార్యకర్తలకు సూచించారు

కార్యక్రమంలో వనపర్తి హౌసింగ్ డిఇ విటోబా, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్, పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, దయాకర్ రెడ్డి, శ్రీరంగాపురం మండల నాయకులు శ్రీహరి రాజు, బీరం రాజశేఖర్ రెడ్డి, వెంకటరమణ, వెంకటేష్ సాగర్, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, పట్టణ మాజీ కౌన్సిలర్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వీదిలైట్లు, సైడ్ డ్రైనేజీ అసౌకర్యాలపై మున్సిపాలిటీ కార్యాలయం ముందు కాలనీ వాసుల ధర్నా...

### వీధి లైట్స్ లేక కాలనీ వాసులు పాములు తేళ్ల బారిన పడుతున్నారు

### ఐఎస్ టియూ జిల్లా అధ్యక్షులు పర్వత కోటేశ్

తొలి సమయం, మహబూబాబాద్ సెప్టెంబర్ 9: కాలనీలలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని,సైడ్ డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని, మున్సిపల్ కార్యాలయం ముందు ప్రగతి నగర్ కాలనీ వాసులు ధర్నా నిర్వహించారు

అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం మున్సిపల్ మేనేజర్ కు సమర్పించారు.

ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్ మాట్లాడుతూ పట్టణంలోని కాలనీలలో వీధిలైట్లు లేక ప్రగతి నగర్ కాలనీలో గత 15 సంవత్సరాలుగా పేద ప్రజలు నివాసం ఏర్పాటు చేసుకొని





ఉంటున్నారు అన్నారు కాలనీలో వీధిలైట్లు లేక పాములు తేళ్లు విషపురుగుల బారినపడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలలో సైడ్ డ్రైనేజీ రోడ్డు సౌకర్యం కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి వీధిలైట్లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు సమస్యల పరిష్కరించని ఎడల ఆందోళన తీవ్రతరం చేస్తామని అధికారులను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు గుజ్జు కృష్ణవేణి ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్ పిఓడబ్ల్యు నాయకులు సామ రజిత ఎండి కవిత కాలనీవాసులు ముత్తయ్య వెంకటమ్మ సురేష్ లింగన్న కళ్యాణ్ భావు సింగ్ రాము తదితరులు పాల్గొన్నారు

# ఔషధ రహిత ఆరోగ్య చికిత్స విధానమే ఫిజియోథెరపి.

.డా రవీందర్ చౌకిదార్

తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్9: ప్రపంచ ఫిజియోథెరపి దినోత్సవం సందర్భంగా మానుకోట పట్టణంలోని శ్రీ రామకృష్ణ హాస్పిటల్‌లో ఫిజియోథెరపి డే వేడుకలు మానుకోట ఫిజియోథెరపిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మానుకోట ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ నాయక్ కేక్ కట్ చేసి ఫిజియోథెరపిస్టులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ %-%“ఎలాంటి మందులు లేకుండా అన్ని రకాల ఫిజియోథెరపి విధానాలను ఉపయోగించి రోగి యొక్క ఆరోగ్య పరిస్థితిని ఫిజియోథెరపి మెరుగుపరుస్తుంది అన్నారు ప్రాథమిక చికిత్స నుండి అతి క్లిష్టమైన వ్యాధుల వరకు కూడా ఫిజియోథెరపి ద్వారా రోగులు ఆరోగ్యాన్ని తిరిగి పొందుతుందన్నారు. శస్త్రచికిత్సల తర్వాత, క్రీడల్లో గాయాల తర్వాత, వృద్ధాప్యంలో రోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఫిజియోథెరపి అపూర్వమైన సేవ అందిస్తుంది అన్నారు. ఫిజియోథెరపి లో ఎలక్ట్రోథెరపీ, మాన్యువల్ థెరపీ, ట్రిగ్గర్ పాయింట్ రిలీజ్, డ్రై నీడ్లింగ్, కప్పింగ్ థెరపీ, టేపింగ్, వ్యాయామ థెరపీ వంటి ఆధునిక చికిత్సా విధానాలు వినియోగంలో ఉన్నాయి అన్నారు ఇవి శరీరానికి సహజమైన కదలికల ఆధారంగా



జరుగుతాయి కాబట్టి, ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా సురక్షితమైన, శాశ్వత ఫలితాలను ఇస్తాయి అన్నారు ఫిజియోథెరపి కేవలం రోగాన్ని నయం చేయడమే కాకుండా జీవన నాణ్యతను పెంచే వైద్య విధానం” అని పేర్కొన్నారు.

తెలంగాణ ఫిజియోథెరపిస్టు యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ, “ఫిజియోథెరపి అనేది రోగిని అంగవైకల్యం కాకుండా కాపాడే ఒక గొప్ప వైద్య విధానం. రోగులు తిరిగి సాధారణ జీవనానికి చేరుకోవడంలో ఫిజియోథెరపిస్టుల పాత్ర అపారమైంది. ఫిజియోథెరపి చేయించడం వల్ల ఎటువంటి నెగటివ్ రిజల్ట్స్ ఉండవు, అందువల్ల ప్రతి ఒక్కరికి ఇది అవసరం” అని స్పష్టం చేశారు.అలాగే ఆయన ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ %-% “ఫిజియోథెరపిస్టులకు తగిన న్యాయం జరగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో ప్రత్యేక ఫిజియోథెరపి విభాగం ఏర్పాటు చేస్తే, కార్పొరేట్ స్థాయి చికిత్స ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంత్ చారి కూడా ఒక ఫిజియోథెరపిస్టే. కాబట్టి ఆయన పేరు మీద రాష్ట్రంలో ఫిజియోథెరపీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేస్తే అది ఉద్యమ త్యాగానికి గౌరవం కలిగించడమే కాకుండా, భవిష్యత్ తరాల ఫిజియోథెరపి విద్యార్థులకు స్ఫూర్తినిస్తుంది. ఆ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ద్వారా అనేకమంది ఫిజియోథెరపిస్టులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అదే సమయంలో పేద మరియు మధ్యతరగతి రోగులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన చికిత్స అందుబాటులోకి వస్తుంది. ఒకవైపు ఉపాధి, మరోవైపు ప్రజారోగ్యం అనే రెండు లాభాలు కలిసేలా ఆ ఇన్స్టిట్యూట్ పనిచేస్తుంది” అని వివరించారు.శ్రీ రామకృష్ణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ తోట సంపత్ ఫిజియోథెరపిస్టులందరికీ ప్రపంచ ఫిజియోథెరపి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టులు డాక్టర్ విజయ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రమేష్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ గణేష్, డాక్టర్ రాజా, డాక్టర్ సౌమిత్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి చేయూత

### మరోసారి మానవత్వం చాటుకున్న పొంగులేటి క్యాంప్ శ్రేణులు

తొలి సమయ భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 9: తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతు కొత్తగూడెంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ చిన్నారి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ శ్రేణులు, ఛత్రపతి శివాజీ మహారాజ్ సేన స్పందించారు భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ మండలం నాగారం కాలనీ చెందిన కేసోజు కృష్ణమాచారి రేవతి దంపతుల కుమార్తె జ్ఞాన్విక తీవ్ర అనారోగ్యం పాలై శ్వాసకోశ సంబంధించిన ఇబ్బంది ఎదురవడటంతో చిన్నారి చికిత్సకు రోజుకు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందన్న విషయం పాల్వంచ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ దృష్టికి తీసుకువచ్చారు.

స్పందించిన చీకటి కార్తీక్ ఛత్రపతి శివాజీ మహారాజ్ సేన అధ్యక్షులు జోగు ప్రదీప్ మరికొందరు కలిసి తక్షణ సహాయంగా 30వేలు అందించి, త్వరలోనే వీలైనంత ఎక్కువ ఆర్థికసాయం



ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కసనబోయిన రామ్మూర్తి, నరేందర్, నాగారం ఉపసర్పంచ్ ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

దిన పత్రిక
తొలి సమయం
మంగళవారం 09 సెప్టెంబర్ 2025

**ఏఎన్ఎంలకున్నిడి ఆన్లైన్ పనుల బాధ్యతను రద్దు చేయాలి.**

**ఏఐటీయూసీ డిమాండ్.**



తొలి సమయం, వనపర్తిసెప్టెంబర్, 08. ఏఎన్ఎంలకుఎన్ సి డి ఆన్లైన్ ప్రోగ్రాం బాధ్యతలను తప్పించాలని ఏఐటియుసి నేతలు డిమాండ్ చేశారు. ఆన్లైన్ బాధ్యతలను ఏఎన్ఎం లకు అంటగట్టడంపై ఏఐటియుసి జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేసి నిరసన తెలిపారు. తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీహరి. మోష లు మాట్లాడుతూ.. కేంద్ర ఆరోగ్య శాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్సీడీ ప్రోగ్రాం ను ఆన్లైన్ లో ఎక్కించే పని కూడా ఎ ఎన్ ఎం లతో చేయించడం దుర్మార్గమైన చర్య అని ఈ చర్యను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే ఏఎన్ఎంలు అధిక పని భారంతో సతమతమవుతున్నారని 14 రకాల మొబైల్ యాప్ ల ద్వారా అనేక రకాలైన స్క్రీనింగ్ టెస్టులు చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తున్నారని ఇప్పుడు మళ్లీ కొత్తగా ఎన్సీడీ ప్రోగ్రాం ను ఆన్లైన్లో కూడా చేయించాలని ఒత్తిడి తేవడంతో తీవ్రమైన పని ఒత్తిడితో ఏఎన్ఎంలు అనేక రకాల రోగాలకు గురవుతున్నారన్నారు. కొంతమందికి బీపిలు షుగర్లు పెరుగుతున్నాయని. ఆరోగ్యంచినిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎం సి డి ప్రోగ్రాం ద్వారా 30 ఏళ్లకు పైబడిన వారందరినీ స్క్రీనింగ్ టెస్టులు చేసి అసంక్రమిత వ్యాధులను గుర్తించి నివారణ చర్యలు తీసుకునే విధంగా ఏఎన్ఎంలు కృషి చేస్తున్నారని తెలిపారు.ఎన్ సి డి ప్రోగ్రాం ఆన్లైన్ కోసంఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డాటా ఆపరేటర్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఏఎన్ఎంలు అరకొరకగా ఉండటంతో అధిక పని ఏఎన్ఎంలపై పడిందని ఏఎన్ఎం లను రిక్రూట్మెంట్ చేయాలని. పోస్టులను పెంచాలని. ఏఎన్ఎం లందరికీ జీతాలు పెంచి పని ఒత్తిడి తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామ్. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్. ఏఎన్ఎం యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి. లక్ష్మి. ఎ ఎన్ ఎం లు సుమిత్ర. లత. బాలేశ్వరమ్మ. వెంకటమ్మ. మాధవి. రాధిక. లలిత. అనురాధ. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అరెం రవికుమార్.**



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 08. ఇల్లందు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన ఎంపీపీ ఎస్ ముత్తారపు కట్ట ఉపాధ్యాయులు అరెంరవికుమార్ .మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ సుభాష్ నగర్ లో ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖాధికారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పూలమాల శాలువాతో సత్కరించి మెమెంటో, ప్రశంసాపత్రం ఇల్లందు మండల విద్యాశాఖ తరుపున అందజేశారు.

**విది నిర్వహణలో గాయపడిన మల్టీ పర్పస్ వర్కర్ను పరామర్శించిన**

**ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్**



తొలి సమయం నర్సింహులపేట సెప్టెంబర్ 8 : నర్సింహులపేట మండలం గోపతండాకు చెందిన గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ అజ్మీరా బాలకిషన్ ఇటీవల విధి నిర్వహణలో గాయపడి చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ గారు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.బాలకిషన్ గారి ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని, అవసరమైన సహాయం అందించే విషయంలో అన్ని విధాలుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి మండల నాయకులు రాజేందర్ నాయక్ అజ్మీర కిషన్ నాయక్ శంకర్ నాయక్ పాప తదితరులు పాల్గొన్నారు.

**సహస్ర ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయం**

**టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల**

**అధ్యక్షులు ఎస్ కె సల్మాన్ పాషా**

**బాధిత కుటుంబానికి అండగా నిలిచిన సహస్ర ఫౌండేషన్**



తొలిసమయం,కొత్తగూడ :సహస్ర ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అని టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్ కె సల్మాన్ పాషా అన్నారు.ఇటీవద అనారోగ్య కారణంగా మృతి చెందిన వెంపెల్లి సందీప్ కుటుంబానికి అండగా సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పెయింటర్ దాసరి శ్రీనివాసులు ఐదవ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు హరిబాబు పక్షాన నిత్యావసర వస్తువులతో పాటు ఆర్థికసహాయాన్ని బాధిత కుటుంబానికి సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్ కె సల్మాన్ పాషా మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మానవత్వమని తోటి వారికి సహాయం చేయడంలోనే తృప్తి ఉంటుందని ఎన్నో ఏళ్లుగా సహస్ర ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతంలోనే కాకుండా పట్టణాలలో సైతం అనాధ పిల్లలను, పేద విద్యార్థులకు వృద్ధులకు అనేక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు సమాజసేవలో కూడా పాలుపంచుకోవడం గొప్ప విశేషమని అన్నారు. ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ ఫౌండర్ పాత్తేపు ప్రవీణ్, సాయి, చింటూ, శివరాజ్, ఐజేయూ జిల్లానాయకులు జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరశురాములు, మండల ఉపాధ్యక్షులు గోగు విజయకుమార్, ప్రచార కార్యదర్శి గంగిశెట్టి.రాకేష్ వర్మ, తీగల ప్రేమ్ సాగర్, నరేష్, ముఖ్యసలహాదారులు బొజ్జ సునీల్, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, తాటి సుదర్శన్, బిక్షపతి, ఉబ్బని శ్రీహరి, శ్రీనివాస్, దేవేందర్, వెంకటేశ్వర్లు, ఏజాజ్అలీ, అశోక్, గ్రామపెద్దలు కంగాల నాగేశ్వరావు, ఏంపల్లి నాగేశ్వరావు,ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నాయకులు ప్రశాంత్, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి విజ్ఞాన భారతి హైస్కూల్ లో ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం వేడుకలు

తొలి సమయం వరంగల్ సెప్టెంబర్ 9:వరంగల్ జిల్లా ఎస్సార్ నగర్ ప్రాంతంలోని మణికంఠ కాలనీలో గల శ్రీ సాయి విజ్ఞాన భారతి హై స్కూల్ నందు ప్రపంచ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ... ప్రపంచంలోని కారు చీకట్లను పారద్రోలి ప్రజలందరి కి వెలుగును నింపింది చదువు మాత్రమేనని ఆయన తెలిపారు. అందువల్లనే దేశవ్యాప్తంగా ఆడ మగ పేద ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ప్రయోజకులు అవ్వాలని ఆనాటి ప్రభుత్వాలు సైతం ముందడుగు వేశాయి. ప్రజల్లో చదువు పట్ల ఇష్టం కలిగేలా వారికి తోచిన సమయంలోనే పాఠశాలలు పనిచేసేవి అన్నారు 1960 ఆ రోజుల్లో నైట్ స్కూల్స్ నైట్ కళాశాలలు సైతం నిర్వహించబడేవి అన్నారు పొద్దంతా పనికి వెళ్లిన వారు చదువుపై ఇష్టముండి కూడా చదువుకోలేని స్థితిలో ఉన్న వారికోసం ప్రత్యేకంగా రాత్రిపూట చదువుకునే వెసులుబాటు కల్పించారు అన్నారు ఎవరు దోచుకోలేని ధనం ఏదైనా ఉందంటే అది కేవలం చదువు మాత్రమే అన్నారు ప్రపంచంలో ఏ మూలకు వెళ్లి రావాలన్నా అది కేవలం చదువుతో మాత్రమే ముడిపడి ఉంటుంది అన్నారు దేశవ్యాప్తంగా చదువు పైన అవగాహన ఏర్పడి మొట్టమొదటిసారి 100% విద్య నేర్పించిన నేర్పిన రాష్ట్రంగా కేరళ రాష్ట్రం ఆ ఘనత సాధించింది.అన్నారు ఇప్పుడున్న రోజుల్లో ప్రతి




ఒక్కరికి చదువు అనేది చాలా సులభంగా దొరుకుతున్న నేపథ్యంలో తప్పకుండా ప్రతి వ్యక్తి చదువుకొని తీరాల్సిందేనని అన్నారు తద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకొని జీవనోపాధిని పొందుతూ. నలుగురికి ఉపాధిని కల్పించే దిశగా ఎదగాలని అన్నారు అని విద్యార్థులకు పిలుపునిచ్చారు.అనంతరం వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించినట్లుతెలిపారు. చదువేరా అన్నింటికి మూలం – చదువు లేకపోతే మనిషి జీవితం వ్యర్థం అంటూ రానున్న రోజుల్లో నూటికి నూరు శాతం విద్యనందించే రాష్ట్రంగా దేశంలో మన తెలంగాణ రాష్ట్రం నిలవాలని అందుకోసం తమ వంతు కృషి చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీలు ఎస్ స్వాతి,ఎం.రాధా,రిజ్వానా, ఫాతిమా,యశోద మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశం లో రోజు రోజు కి పెరిగి పోతున్న మైనర్ బాలిక ల మీద అత్యచారాలు

**రక్షించడంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం విఫలంలి**

**-ఐద్వా మహిళ సంఘం**

తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 08.11ఏళ్ల మైనర్ బాలికపై హత్యాచారం చేసి కళ్లు పీకేసి దారుణంగా మైనర్ బాలికలపై చంపుతున్నారని మైనర్ బాలికలకు రక్షణ కల్పించడంలో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విఫలం అయ్యిందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎం. జ్యోతి అన్నారు. మహిళా సంఘం ఇల్లందు మండల కమిటీ సమావేశం ఎం. లక్ష్మి అధ్యక్షతన ఏలూరి భవన్ లో జరిగింది. ఈ సమావేశం ను



ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఒడిశాలోని అంగుల్ జిల్లాలో దారుణమైన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. 11 ఏళ్ల బాలికపై అత్యంత దారుణంగా దుండగులు హత్యాచారానికి పాల్పడ్డారని 5వ తరగతి చదువుతున్న బాలిక కనిపించకపోవడంతో తల్లిదండ్రులు గ్రామంలో వెతికారు. బాలిక మృతదేహం సమీపంలోని ఓ కాలువలో నగ్నంగా, శరీరంపై గాయాలతోకనిపించింది. అలాగే బాలిక కళ్లు కూడా పీకేసినట్టు గుర్తించారని అన్నారు. ఈ చర్యలను అదుపు చేయడంలో కేంద్రం గోరంగా విఫలం అయిందని అన్నారు. ఈ సమావేశం లో ఐద్వా మండల కార్యదర్శి ఆలేటి సంధ్య, తాళ్లూరి పద్మ, పి. లక్ష్మి, మీనాక్షి, మణి లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ - గంజాయి మత్తు లో యువత ఊగుతుంటే ప్రభుత్వం ఏమి చేస్తుంది

**పాలకుల విధానాల వలన యువశక్తి నిర్వీర్యం అవుతుంది**

**డ్రగ్స్ ని అదుపు చేయడం లో ప్రభుత్వం విఫలం**

**ఇల్లందు ఎక్సఇంజ్ కార్యాలయం ముందు**

**ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) ఆందోళన**

తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 08.తెలంగాణ రాష్ట్రము లో విచ్చలవిడిగా డ్రగ్స్, గంజాయి, హేరైన్ లాంటి ప్రమాదకరమైన మత్తు పదార్థాలు విచ్చలా విడిగా మార్కెట్ లో లభ్యం అవుతున్నాయాని, వీటిని అదుపు చేయడం లో పాలక కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయింది అని ప్రగతిశీల యువజన సంఘం పి






వై ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్ అన్నారు. ఈ రోజు ఇల్లందు ఎక్సయి%శీ%జ్ కార్యాలయం ముందు ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు చింత నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఆందోళన కార్యక్రమం లో పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్, జిల్లా కార్యదర్శి పర్సిక రవి మాట్లాడుతూ పట్టణాలకె పరిమితమైన పబ్, క్లబ్ ల సంస్కృతి నేడు చిన్న చిన్న గ్రామాలలో పాకింది అని, హానికరమైమ మత్తు పదర్థం వలన యువత చెడు మార్గం లో పోతున్నారని, గ్రామాలలో విచ్చలా విడిగా మద్యం, బెల్ట్ షాప్ నిర్వహణ వలన చిన్న వయసులోనే అనారోగ్యం కి గురయి మరణిస్తున్నారని ఆవేదన చెందినారు.
దేశా అభివృద్ధి కి పాటుపడవలసిన యువత పాలకుల విధానాల వలన యువ శక్తి నిర్వీర్యం అవుతుంది అని, వెంటనే ప్రభుత్వం డ్రగ్స్ –గంజాయి ని అదుపులో పెట్టాలని, లేకుంటే యువత ని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని, రాజీవ్ యువ వికాసం 50 లక్షల దరఖాస్తు ఏమైంది అని, యువత కి వెంటనే స్వయం ఉపాధి కల్పించాలని ప్రభుత్వం కు డిమాండ్ చేసారు, లేకుంటే ఉద్యమం తప్పదని తెలిపారు.ఈ కార్యక్రమం లో పి వై ఎల్ జిల్లా కార్యదర్శి పర్సిక రవి,సహాయ కార్యదర్శి మోతిలాల్, లాజర్, సమ్మయ్య, రమేష్, రవి, ఉపేందర్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందుఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మల్లి బాబు యాదవ్





తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 08. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మ దిన%శీ% ను పురస్కరించుకొని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులుతో భారీ ఎత్తున ఇల్లందు క్యాంప్ ఆఫీస్ కి చేరుకొని ఎమ్మెల్యేకు, సతీమణి లక్ష్మి గారికి శాలువా కప్పి బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని ఆనందోత్సాహాలతో పండుగలాగా సంబరం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఎమ్మెల్యేగా రెండుసార్లు, జడ్పీ చైర్మన్ గా, వివాదరహితుడుగా, నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మా అన్న కనకయ్యకు తెలంగాణ ప్రజల ఆరాధ్య దేవత సమ్మక్క సారలమ్మ తల్లి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని, ఇంకా ఉన్నత పదవులు అలంకరించాలని, ఎమ్మెల్యే గారు అందుబాటులో లేనప్పుడు సోదర భావంతో లక్ష్మీ గారు మాకు అండదండలుగా ఉంటున్నారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లుగా మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాద్, సేలం పుల్లయ్య, బాధావత్ నాగరాజు ,గుగులోతు రవి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కే జానీ, తదితరులు ఇల్లందుఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన
మల్లి బాబు యాదవ్ .

దిన పత్రిక తొలి సమయం
మంగళవారం 09 సెప్టెంబర్ 2025

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 8పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఈరోజు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి హైదరాబాద్ లోని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, గృహ నిర్మాణ పథకాలు, భూసంబంధిత సమస్యలు, మరియు ప్రజలకు అవసరమైన ప్రభుత్వ పథకాలను వేగంగా అమలు చేయాలన్న అంశాలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం అత్యంత అవసరమని వారు పేర్కొన్నారు..
ఎమ్మెల్యే అభ్యర్థనను మంత్రి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, కావలసిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను తీర్చడంలో అన్ని విధాలా ముందుకు వస్తామని తెలిపారు..
ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, భూముల సమస్యలు, గృహ పథకాల కేటాయింపులు, గ్రామాల ప్రగతి తదితర అంశాలపై ఇద్దరు నేతలు విస్తృతంగా చర్చించారు..

### బాలవికాసా ఎక్సిక్యూటివ్ డైరెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 8 బాలవికాసా ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి ని నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో, గ్రామస్థుల ఆరోగ్య రక్షణకు వాటర్ ప్లాంట్స్‌ను మంజూరు చేయాల్సిన అవసరం ఉందని కోరారు..
ఎమ్మెల్యే అభ్యర్థనను గమనించిన ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి , సానుకూలంగా స్పందించి అత్యంత త్వరలోనే పాలకుర్తి నియోజకవర్గంలోని గ్రామాలకు వాటర్ ప్లాంట్స్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు..ఈ సమావేశంలో పాలకుర్తి ప్రజల అవసరాలు, అభివృద్ధి దిశలో తీసుకోవాల్సిన చర్యలు, గ్రామాల్లో తాగునీటి కొరత నివారణ వంటి అంశాలపై సవివరంగా చర్చ జరిగింది..
ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , ప్రజల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని, ప్రతి గ్రామంలో శుద్ధి చేసిన తాగునీరు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు..

### దంతాలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్



తొలి సమయం దంతాలపల్లి సెప్టెంబర్ 8 2025:డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ దంతాలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా రూ. 7 లక్షల వ్యయంతో నిర్మించబడనున్న భవిత భవనం, అలాగే రూ. 1,70,000 వ్యయంతో వికలాంగుల కోసం ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం ప్రారంభోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో మాట్లాడిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు, వికలాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం ద్వారా సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయి. ప్రజల సహకారం ఉంటే ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది" అని పేర్కొన్నారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో వ్యవసాయ వైస్ చైర్మన్ తొర్రూరు, దంతాలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ బట్టు నాయక్ , ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంపీవో, కార్యదర్శి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.
ప్రజల సంక్షేమం కోసం, విద్యా రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడం తమ లక్ష్యమని ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ స్పష్టం చేశారు.

# అనారోగ్య పరామర్శించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి





తొలి సమయం వనపర్తి సెప్టెంబర్ 8 వనపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ సోమవారం అనారోగ్య కారణంగా అత్యవసరంగా వనపర్తి లోని ప్రజా వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడన్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు ఆసుపత్రికి చేరుకొని వనపర్తి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ గారిని పరామర్శించారుషుగర్ లెవెల్స్ ఎక్కువ అవ్వడం తో పాటు బిపి లో అవ్వడంతో అత్యవసరంగా ఆసుపత్రికి రావాల్సి వచ్చిందని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు వివరించారుఅందుకు స్పందించినా ఎమ్మెల్యే వెంటనే అపోలో ఆసుపత్రికి వెళ్లాలని అక్కడ నేను ఎంత చూసుకుంటానని వారికి భరోసా కల్పించి పంపించారుఆర్మీ జవాన్ హనుమంతును పరామర్శించిన ఎమ్మెల్యేగాల్ బ్లాడర్ లో సమస్యతో శస్త్ర చికిత్స చేయించుకున్న ముందరి తండాకు చెందిన ఆర్మీ జవాన్ హనుమంత్ నాయకులు సోమవారం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పరామర్శించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాల్ బ్లాడర్ లో అరుదుగా కొంతమందికి రాళ్లు వస్తుంటాయని శాస్త్ర చికిత్సతో అవి నయమవుతాయని భయపడాల్సిన పని లేదని జవాన్ కు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారుఏమైనా ఇబ్బంది ఉంటే తనకు తెలియజేయాలని అవసరమైతే మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ పంపిస్తానని ఎమ్మెల్యే యువకుడికి భరోసా కల్పించారుకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాల వెలుగులో ప్రజల జీవితాలు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్

తొలి సమయం మరిపెడ, సెప్టెంబర్ 8 2025:మరిపెడ చిన్న గూడూరు మండలాలలో పర్యటించి, ప్రజల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం అని ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ శాసనసభ్యుడు డాక్టర్ రామచంద్రు నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయబడ్డాయి. అలాగే, సీఎం రీలీఫ్ ఫండ్ ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు అత్యవసర ఆర్థిక సాయం అందించబడింది.కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నేతలు, గ్రామ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. డాక్టర్



రామచంద్రు నాయక్ ప్రజలతో మమేకమై, వారి అనుభవాలు పంచుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.డాక్టర్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ,రాష్ట్రంలోని పల్లె ప్రాంతాల ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టబడ్డాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా చూస్తున్నాం. పేదల ఆశలు తీరడం, వృద్ధుల గౌరవాన్ని కాపాడడం, యువత భవిష్యత్తు నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటుందనే మా నమ్మకం.
కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు, గ్రామస్థులు డాక్టర్ రామచంద్రు నాయక్ కృతజ్ఞతలు తెలుపుతూ, సంక్షేమ పథకాల ద్వారా వారి జీవితాల్లో వెలుగు నింపబడినందుకు అభినందనలు తెలిపారు.

# ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు

### ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్

తొలి సమయం దంతాలపల్లి సెప్టెంబర్ 8 2025
దంతాలపల్లి మండల కేంద్రంలో, మండల స్థాయి గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ఉపాధ్యాయులకు అవార్డులను అందజేశారు.ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడిన డాక్టర్ రామచంద్రనాయక్ గారు మాట్లాడుతూ ,
ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు. వారు కేవలం పాఠాలు బోధించేవారు మాత్రమే కాదుబీ విద్యార్థుల్లో మంచి విలువలు, క్రమశిక్షణ, సమాజానికి ఉపయోగపడే పౌరసత్వాన్ని పెంపొందించే వ్యక్తులు. గురువుల త్యాగం, సేవల వల్లనే ఈ రోజు అనేక మంది ప్రతిష్ఠాత్మక స్థానాల్లో వెలుగొందుతున్నారు.
ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వడం అంటే సమాజాన్నే గౌరవించినట్టే అని పేర్కొన్నారు.తరువాత ఆయన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి, వారికి సన్మాన పత్రాలు మరియు అవార్డులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయుల సేవలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, విద్యారంగ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
కార్యక్రమంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు, విద్యాశాఖ



అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, గురుపూజోత్సవాన్ని విజయవంతం చేశారు.

# చేయూత పెన్షన్ పెంచాలంటూ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి

తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 8 2025
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగింది, ఈ ముట్టడికి చేయూత పెన్షన్ దారులు భారీగా పాల్గొని కలెక్టర్ కార్యాలయం ముట్టడించారు,అనంతరం వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఎండి పాషా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గత ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో ఫెన్షన్ లు పెంచుతామని చెప్పి ఫెన్షన్ దారుల ఓట్లు వేసుకుని ఇప్పుడు ఫెన్షన్ పెంచకుండా మోసం చేశారు,ఇప్పటికైనా ఫెన్షన్లు పెంచకపోతే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ఫెన్షన్ దారుల అందరు చిత్తు చిత్తుగా ఓటమి పాలు చేస్తామని హెచ్చరించారు, ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చునే హక్కు రేవంత్ రెడ్డి కి లేదని మండిపడ్డారు, ఫెన్షన్ లు పెంచుకుంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఈ ఉద్యమం ఉదృతం చేస్తామని డిమాండ్ చేశారు,
ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు చలగోల




వెంకన్న గౌడ్,పోలేపాక శంకర్, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి వినోద్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి భూక్యా వెంకన్న ప్రధాన కార్యదర్శి చెడుపాక లక్ష్మణ్,కోశాధికారి కొండా వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు బైగళ్ళ సహదేవ్, బుడిగే శ్రీరాములు జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి,జెర్రిపోతుల నారాయణ ,మండల అధ్యక్షులు జల్లే ఉపేందర్,బండారి సొరంగం,ధర్మ,గుర్రం ప్రభాకర్, వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు తంగళ్ళపల్లి మంజుల,జిల్లా ప్రధాన కార్యదర్శి కాలేరు జ్యోతి,ఉపాధ్యక్షురాలు ముసిపట్ల జ్యోతి పిడుగు హైమా,జిల్లా ప్రచార కార్యదర్శి మద్ది రాజు,జిల్లా నాయకురాలు అనసూయ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్ మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ,మంద యాకమళు ్య,కందిపాటి బిక్షపతి మాదిగ , రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య,సురుగు ఐలయ్య ,మరియు చేయూత పెన్షన్ దారులు పాల్గొన్నారు,

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101